RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 65 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 28 బుధవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## పిల్లల కోసం లిల్ డాజిల్ ప్రారంభించిన గ్లో బై కీర్తిలాల్స్




హైదరాబాద్ / నగరనిజం : ప్రముఖ ఆభరణాల సంస థ గ్లో బై కీర్తిలాల్స్ పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "లిల్ డాజిల్" అనే సరికొత్త చెవిపోగుల సేకరణను ఆవిష్కరించింది. ఈ ప్రత్యేక కలెక్షన్ గ్లో షోరూమ్ ల్లో అందుబాటులో ఉంటుందని కీర్తిలాల్ డైరెక్టర్ సూరజ్ శాంత కుమార్ చెప్పారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ఎదురుగా ఉన్న గ్లో బై కీర్తిలాల్స్ షోరూమ్ లో లేదా www.glowjewels.com వెబ్ సైట్లో ఈ ప్రత్యేకమైన సేకరణ ఇప్పుడు అందుబాటులో ఉందన్నారు. ఇది ప్రీమియం ఆభరణాల శ్రేణికి ఆనందదాయకమైన కొత్త ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. పిల్లల కోసం అత్యంత శ్రద్ధతో, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రూపొందించబడిన లిల్ డాజిల్ కలెక్షన్, తేలికపాటి, సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ఆభరణాలతో రూపొందించబడిందన్నారు. ఈ శ్రేణిలో బంగారం, వజ్రాలతో తయారుచేయబడిన అందమైన డిజైన్లు, పుట్టినరోజులు, బహుమతులివ్వడం లేదా స్కూల్ మొదటి రోజు లాంటి మధురమైన క్షణాలను పురస్కరించుకోవడానికి చాలా అనుకూలంగా ఉంటాయన్నారు. లీల్ 'డాజిల్ కలెక్షన్ ధరలు కేవలం రూ. 20,000 నుండి ప్రారంభమవుతాయి అన్నారు. ఈ సొగసైన ఆభరణాలన్నీ గ్లో బై కీర్తిలాల్స్ యొక్క అత్యాధునిక అంతర్గత తయారీ సౌకర్యంలో రూపొందించబడ్డాయన్నారు. ఇవి నాణ్యత మరియు హస్తకళకు అత్యున్నత ప్రమాణాలను కలిగివుంటాయని, లిల్ డాజిల్ ద్వారా గ్లో బై కీర్తిలాల్స్ అందాన్ని పిల్లల స్నేహపూర్వక ఆవిష్కరణను మిళితం చేస్తోందని చెప్పారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- బిఆర్ఎస్ పార్టీ 16వ వార్డు అధ్యక్షులు డాకని బిక్షపతి ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,26,(నగర నిజం): ప్రజ్ఞాపూర్ కు చెందిన 16వ వార్డు దామరకుంట ఐలమ్మ అనారోగ్యంతో మృతి ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 16వ వార్డు అధ్యక్షుడు డాకని బిక్షపతి, గుండ్ర రామచంద్రం, మెతుకు సాయి బాబా, శ్రీరామ్ మల్లేశం, భూమని ప్రశాంత్ కుమార్, డాకని స్వామి, గుండ్ర నాగరాజు ,డాకని పరమేష్, తదితరులు ఉన్నారు.

## -ఏఐ టెక్నాలజీతో సాంకేతిక విప్లవం రాబోతుంది - జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి

- శంషాబాద్ వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 23వ స్నాతకోత్సవ వేడుకలు
- వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి,



రాజేంద్రనగర్, మే 27(నగరనిజం ప్రతినిధి):ఏఐ టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగానికి ఏ టెక్నాలజీ ఒక సవాలుగా మారబోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని వర్ధమాని ఇంజనీరింగ్ కళాశాల లో సోమవారం రాత్రి కళాశాల చైర్మన్ విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల 23వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వర్ధమాన్ కళాశాల ఏర్పడి 25 ఏళ్లు ఇంకా వస్తున్న నేపథ్యంలో ఒకవైపు సిల్వర్ జూబ్లీ... మరోవైపు 23వ విద్యార్థుల నేతకోత్సవం కావడంతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగా, డీఆర్డీఓ సైంటిస్ట్, వీఈడీఏ, ఏ.ఎస్.ఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిషోర్ నాథ్ నాయిని విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ముఖ్య అతిథులకు బ్యాండ్ మేళాల మధ్యన వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ టి.విజయేందర్ రెడ్డి, సెక్రటరీ ఉపేందర్ రెడ్డి తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ జేవీఆర్ రవీంద్ర సాంప్రదాయ రీతిలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన వీసీ కిషన్ కుమార్ రెడ్డి.... ప్రస్తుతం కంప్యూటర్ టెక్నాలజీ రంగంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఏఐ టెక్నాలజీ ఒక సవాలుగా మారబోతుందని చెప్పారు. ఏఐ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీ రంగంలో విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు తగ్గే అవకాశం ఉందని వీసీ కిషన్

### కళాశాల టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు ఎక్సలెన్స్ అవార్డుల తో పాటు సర్టిఫికెట్ల ప్రధానం

కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అయితే తాత్కాలికంగా సాంకేతిక రంగంలో ఉద్యోగాలకు బ్రేకులు పడే అవకాశం ఉన్నప్పటికీ ఏఐ టెక్నాలజీకి అనుగుణంగా కొత్త రకం ఉద్యోగాలు పుట్టుకొచ్చే అవకాశాలు లేకపోలేదని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు తమ గమ్యాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరోవైపు డి ఆర్ డి ఓ వంటి శాస్త్ర సాంకేతిక రంగాల్లో నిలదొక్కుకోవడానికి విద్యార్థులు కృషి చేయాలని డీ.ఆర్.డీ.ఓ సైంటిస్ట్,వీఈడీఏ, ఏ.ఎస్.ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ కిషోర్ నాథ్ నాయిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

- **ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి - వర్ధమాన్ కళాశాల చైర్మన్ విజయేందర్ రెడ్డి**

వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు కళాశాల చైర్మన్ విజయేందర్ రెడ్డి. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని కళాశాలను వీడుతున్నందుకు విద్యార్థులు బాధపడొద్దని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి తమ మెదడుకు పని చెప్పాలని విజయేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ కోర్సులకు సంబంధించి టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడంతో పాటు టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి, కిషోర్ నాథ్ నాయిని తో పాటు కళాశాల చైర్మన్ విజయేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జేవీఆర్ రవీంద్ర చేతుల మీదుగా ఎక్సలెన్స్ అవార్డులను బహూకరించారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు విద్యార్థులు కుటుంబ సమేతంగా తరలి రావడంతో వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల సందడిగా మారింది.

- **అతిథులను ఘనంగా సన్మానించిన చైర్మన్ విజయేందర్ రెడ్డి**

ఈ సందర్భంగా వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి తో పాటు ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన కిషోర్ నాథ్ నాయిని కి కళాశాల చైర్మన్ విజయేందర్ రెడ్డి మెమొంటోలను బహుకరించి ఘనంగా సన్మానించారు.

## మేకల వెంకటేష్ ముదిరాజ్ ను పరామర్శించిన కార్తీక్ రెడ్డి

- ఇటీవల మాజీ కౌన్సిలర్ వెంకటేష్ ముదిరాజ్ కు మాతృవియోగం



రాజేంద్రనగర్, మే 27(నగరనిజం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, గులాబీ పార్టీ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి లో మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ కుటుంబాన్ని పరామర్శించారు. సిద్ధాంతి మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ తల్లి మేకల కమలమ్మ ముదిరాజ్ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృత్యువాత పడింది. ఈ నేపథ్యంలో అంత్యక్రియలకు హాజరు కాలేకపోయిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.... మేకల వెంకటేష్ ముదిరాజ్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ మేరకు వెంకటేష్ ముదిరాజ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వెంట టిఆర్ఎస్ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, పార్టీ సీనియర్ నేతలు కొనమొల్ల శ్రీనివాస్, బైరమోని మల్లేష్ ముదిరాజ్, చిన్న గండు రాజేందర్, ఆర్కే రమేష్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, వెంకట్ రెడ్డి, చిన్న గండు భాస్కర్, గుంటి చరణ్, మహమ్మద్ గౌస్ పాషా, వీరాచారి తదితర నేతలు మేకల వెంకటేష్ ముదిరాజ్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

## పెండింగ్ బిల్లులు అడిగితే.. అక్రమ అరెస్టులా ?

- 1200 కోట్ల రూపాయలను విడుదల చేయాలి
- లేదంటే ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరూ
- సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి




ఇబ్రహీంపట్నం, మే 27 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి అన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాదిన్నర కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన 1200 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు అక్రమంగా అరెస్టుకు చేసి ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ కు తరలించడం దారుణమని అన్నారు. వందల కోట్ల రూపాయల బకాయిలు ఉంటే కేవలం 153 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు. సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు సర్పంచుల పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేశారు. అరెస్టు చేసిన వారిలో పెత్తుల్ల మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్ర మాజీ హెూం శాఖ మంత్రివర్యులు మహమూద్ ఆలీని పరామర్శించిన జూబేరు పాషా



ములుగు మండలం, మే,27,(నగరనిజం): తెలంగాణ రాష్ట్ర మాజీ హెూం శాఖ మంత్రి వర్యులు మహమూద్ అలీ అనారోగ్యంతో మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న మహమూద్ ఆలీ,అజాంని కలిసి పరామర్శించిన తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబైర్ పాషా. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నానాజీపూర్‌లో స్మశాన వాటికకు కబ్జా నుండి విముక్తి

- నానాజీపూర్ లో స్మశాన వాటిక కబ్జాపై చర్యలు చేపట్టిన అధికారులు
- కబ్జా ఫెన్సింగ్ తొలగింపు
- అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ననాజీపూర్ ముస్లిం కుటుంబాలు
- సర్వే నిర్వహించి స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి




రాజేంద్రనగర్,మే27(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామంలో స్మశాన వాటిక స్థలం కబ్జా వ్యవహారంపై అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అధికారులు... కబ్జా కు గురైన స్మశాన వాటిక స్థలానికి విముక్తి కల్పించారు. స్మశాన వాటిక స్థలాన్ని కబ్జాదారుల చెర నుండి విడిపించిన అధికారులకు ముస్లిం మైనార్టీ కుటుంబాలు కృతజ్ఞతలు చెబుతున్నాయి. మరోవైపు తక్షణమే సర్వే నిర్వహించి స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామంలో సర్వే నంబర్ 67 లో ముస్లిం మైనార్టీ కుటుంబాలకు సంబంధించి 22 గుంటల మేర భూమి స్మశాన వాటిక కోసం కేటాయించారు. ఈ మేరకు గతంలో మృతి చెందిన తమ పూర్వీకులకు సంబంధించిన సమాధులను ఇక్కడ నిర్మించారు.



అయితే స్మశాన వాటికకు చుట్టూ ఎలాంటి బౌండరీ లేకపోవడంతో స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురవుతోంది. కొందరు స్థానికులు స్మశాన వాటికను ఆక్రమించుకొని ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నారంటూ నానాజీపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ జాఫర్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ ఖదీర్, అహ్మద్, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ బాబు తదితరులు ఇటీవల శంషాబాద్ పోలీసులతో పాటు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు, పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురైన విషయాన్ని గమనించిన అధికారులు స్థలాన్ని ఆక్రమించుకొని ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. దీంతో ముస్లిం మైనార్టీ కుటుంబాలు అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు.

**• సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయండి**

నానాజీపూర్ వద్ద సర్వే నంబర్ 67 లోని స్మశాన వాటిక స్థలానికి సంబంధించి తక్షణమే సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని నానాజీపూర్ గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీలు మహమ్మద్ జాఫర్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ ఖదీర్, అహ్మద్, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ బాబు తదితరులు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. హద్దులు లేకపోవడంతో ఎవరికి వారు స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేస్తే తాము దాని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుకుంటామని వారు అధికారులను కోరుతున్నారు.

# మే 31న చలో వరంగల్ ను విజయవంతం చేద్దాం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే,27,(నగరనిజం): గజ్వేల్ అంబేద్కర్ భవన్ లో గజ్వేల్ నియోజకవర్గ స్థాయి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉబ్బని ఆంజనేయులు మాదిగ అధ్యక్షత వహించగా ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మైసరాములు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ, భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌ.శ్రీ మంద కృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు.అదే రోజు వరంగల్ లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుంది. కావున గజ్వేల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి మండల నాయకులు గ్రామ కమిటీలు నాయకులు పెద్ద ఎత్తున వాహనాల ద్వారా జన సమీకరణ చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మని మహేష్ మాదిగ , మర్కుక్ మండల అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ, కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు చిన్న రాజు గారి కిషన్ మాదిగ, మరియు ములుగు మండల్ సీనియర్ నాయకులు కొక్కొండ నర్సింలు మాదిగ , గజ్వేల్ మండల్ ఉపాధ్యక్షులు సంగాపురం రవి మాదిగ ,గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి గూడూరు శ్రీకాంత్ మాదిగ, తదితరులు పాల్గొనడం జరిగింది

# గజ్వేల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి కె.నర్సింలు





గజ్వేల్ ప్రజ్ఞాపూర్,మే,27,(నగరనిజం) : పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు.వర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సెక్షన్ ఇంచార్జ్ ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ మనం పని చేసే చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూసుకోవాలని తెలిపారు. కేడీలు బీసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు.ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్లు, సైదా, ముత్యంరాజు, ఎస్ఐలు యాదవ రెడ్డి, గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# కోన రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జియంఆర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు




మే 27,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి,కవిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకుడు కొన రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగృహంలో కేక్ కట్ చేసి వివాహ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే అభివృద్ధి

- బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్



హైదరాబాద్ మే 27 (నగర నిజంన్యూస్) తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారీ కేంద్రంపై విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చారని విమర్శించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన 10వ నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొనడం సానుకూలమైన విషయమే.. కాని ఆ సమావేశ స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్రంలోని లకు బకాయిలుగా ఉన్న విద్యుత్, ఇన్‌పుట్, ఫైనాన్స్ సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ డిమాండ్ చేశారు.వికసిత్ రాజ్యం నుంచి వికసిత్ భారత్ గా ముందగుగు వేసే లక్ష్యంతో జరిగిన నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం దేశ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచేలా ఉంది. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందితేనే దేశం వికసిత్ భారత్‌గా మారుతుందని కేంద్ర ప్రభుత్వం నమ్మకం వ్యక్తం చేసింది. ఈ దిశగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించి నీతిఆయోగ్ సమావేశం నిర్వహించింది. అభివృద్ధి, పాలన పరంగా కీలక సలహాలు, సూచనలు చేసింది. ముఖ్యమంత్రుల అభిప్రాయాలను కూడా తీసుకుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొనడం తెలంగాణకు మంచిదే. ఫెడరల్ స్ఫూర్తికి ఇది తగిన ఉదాహరణ కూడా. అయితే, ఈ స్ఫూర్తికి అనుగుణంగా, కేంద్ర సూచనల ప్రకారం, తెలంగాణలో కేంద్ర పథకాల అమలు, MSMEలకు పెండింగ్ ఉన్న సబ్సిడీలు విడుదల వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది."వికసిత్ రాజ్యాలుగా మారాలంటే, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం అవసరం. ఇవే పథకాలు ఇతర రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతూ, ప్రజలు లబ్ధి పొందుతున్నారు. కేంద్రం పంచాయితీ రాజ్, వ్యవసాయం, ఆరోగ్యం, మహిళా సంక్షేమం తదితర రంగాల్లో తీసుకువచ్చిన పథకాలను అడ్డుకుంటూ, వాటిని రాష్ట్రంలో అమలు కాకుండా చేస్తూ వస్తోంది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం. ఫెడరల్ స్ఫూర్తిపై ముఖ్యమంత్రి పదే పదే మాట్లాడుతున్న సందర్భంలో, మొన్న జరిగిన నీతి ఆయోగ్ సమావేశం స్పష్టంగా వికసిత్ రాజ్యాలే వికసిత్ భారత్‌కు బలంగా నిలవాలని సూచించిన నేపథ్యంలో... ఆ సమావేశ స్ఫూర్తికి అనుగుణంగా కేంద్ర పథకాల అమలుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది.ఉచిత పంపు సెట్లు, సౌర పంపులు, ఆయుష్మాన్ భారత్, వ్యవసాయానికి సంబంధిత పథకాలు, MSME సబ్సిడీలు వంటి అనేక రంగాల్లో కేంద్రం సహాయం అందిస్తున్నా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ పథకాల అమలుకు అడ్డుపడుతోంది.నీతి ఆయోగ్ సమావేశంలో అభివృద్ధి కేంద్రంగా ఉన్న కొన్ని నగరాలను ఎంచుకొని, వాటిని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి సూచించారు. ఈ దృష్టిలో హైదరాబాద్‌కు ముఖ్యమైన స్థానం ఉంది, ఎందుకంటే రాష్ట్ర ఆదాయంలో సుమారు 40 శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. అయితే, ముఖ్యమంత్రి ఈ అంశాలను ఏ మేరకు గమనించి, వాటిపై కార్యాచరణ ఏ మేరకు చేపడతారోనన్నది బిజెపి నిశితంగా గమనిస్తోంది.ఎప్పుడూ కేంద్రం ఇది చేయలేదు, కేంద్రం అది చేయలేదు, కేంద్రాన్ని మేము ఇది కోరాం, కేంద్రాన్ని అది కోరాం, ఇంకా వాళ్లు పెండింగ్ లో పెట్టారు అనే తీరుతో మాట్లాడడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా నిలిచే ప్రవర్తన సరైంది కాదు. ఫెడరల్ స్ఫూర్తిని నిజంగా పాటించాలనుకుంటే, రాష్ట్ర ప్రభుత్వంగా తమ భాద్యతలతో ముందుకు రావాలి. నీతి ఆయోగ్ సమావేశం స్ఫూర్తికి అనుగుణంగా కేంద్ర పథకాలను తెలంగాణలో అమలు చేయాలని బీజేపీ స్పష్టంగా డిమాండ్ చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో తీసుకునే చర్యలను భారతీయ జనతా పార్టీ నిశితంగా పరిశీలిస్తోంది.మరోవైపు కాళేశ్వరం నోటీసులు, బీఆర్ఎస్ నాయకత్వం ఎదుర్కుంటున్నటువంటి ఆరోపణలు చాలా ముఖ్యమైనటువంటి అంశం. ఆశామాశీగా ఒక పార్టీకి సంబంధించినటువంటి వ్యవహారంగా తీసివేయడానికి వీలు లేదు. ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు ఏలుతూ, దోచుకుని, దాచుకొని, దాక్కుంటున్నటువంటి నాయకత్వం ఉన్నటువంటి పార్టీ ు బీఆర్ఎస్. ఈరోజు కేసీఆర్ నోటీసులు ఎదుర్కుంటున్నారు. కేటీఆర్ నోటీసులు ఎదుర్కుంటున్నారు. హరీష్ రావు నోటీసులు ఎదుర్కుంటున్నారు. కవిత లిక్కర్ కుంభకోణంలో మునిగి జైలుకు వెళ్లారు.. ఇప్పుడు జైలునుంచి బయటకవచ్చి నీతి వ్యాక్యాలు మాట్లాడుతున్నారు.ఒక రాజకీయ పార్టీలో, ఒక ప్రాంతీయ పార్టీలో, ఒక కుటుంబ పార్టీలో ప్రధానంగా ఉన్నటువంటి నలుగురు నాయకులు ఇన్ని రకాల అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్నటువంటి ఒక సందర్భం ఇది. బహుశా ఇటువంటి నేపథ్యం భారతదేశ రాజకీయ చరిత్రలో, ప్రాంతీయ పార్టీల యొక్క చరిత్రలో ఏ ప్రాంతీయ పార్టీకి కూడా, ఏ ప్రాంతీయ పార్టీ నాయకత్వానికి కూడా ఇన్ని రకాల అవినీతి ఆరోపణలు వచ్చినటువంటి సందర్భాలు లేనే లేవు. ఒకటి కాదు, రెండు కాదు, మూడు కాదు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, కాళేశ్వరం విచారణ, ఈ ఫార్ములా, మాదక ద్రవ్యాలు, భూముల వ్యవహారంతో పాటు పశువులకు సంబంధించినటువంటి ఒక దాని విషయంలో కూడా అనేక రకాల ఆరోపణలు ఎదుర్కుంటున్నవాళ్లు.. జనానికి నాయకత్వం వహించేది ఏంది? వీళ్ళు జనానికి ప్రత్యామ్నాయం అని అనటం ఏంది?పైగా విచారణకు వెళ్ళివచ్చి, హాజరయి, కేటీఆర్ మాట్లాడిన మాటలు, అక్కడ కవిత చేసిన కారుకూతలు ు ఇప్పుడు విచారణ నోటీసులు వస్తుంటే, న్యాయస్థానాల తలుపులు తట్టడాలు ు ఇవేవో రాజకీయపరమైన నోటీసులుగా తీసి పారేయడం కోసం చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇవి రాజకీయ నోటీసులు ఎంతమాత్రం కాదు. ఇవి ముమ్మాటికి అవినీతికి సంబంధించినటువంటి ఆరోపణల్ని వెలికి తీయటానికి వచ్చిన నోటీసులుగా మేం భావిస్తున్నాం. మేము ఎక్కడైతే అక్రమం జరిగిందో, ఎక్కడైతే దోచుకున్నారో, ఎక్కడైతే రకరకాల నిర్ణయాల వల్ల నష్టాలు జరిగాయో ు వాటన్నింటి కారకుల్ని వెలికి తీయటానికి నోటీసులుగా మేము దీన్ని అభివర్ణిస్తున్నాం.విచారణకు హాజరై బయటకు వచ్చిన తరువాత 'మేము కడిగిన ముత్యాల్లా బయటకు వస్తాం' అంటూ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవితలు మీడియా ముందుకు వస్తున్నారు. ఇది తమను తాము విముక్తులుగా చిత్రించుకునే ప్రయత్నమే. మీరు నిజంగా అవినీతి చేయలేదని నిరూపించుకోవాలంటే, పారదర్శకత, నీతి, విలువల పక్షంగా ఉంటే ు ముందుగా నైతిక బాధ్యత వహించి, ఎమ్మెల్యే, ఎంఎల్సీ, ప్రధాన ప్రతిపక్ష హోదాలకు మీరు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఫెయిల్ అయ్యారు. ఎమ్మెల్యేగా కూడా ఫెయిల్ అయ్యారు. ఇప్పుడు అనేక నోటీసులు ఎదుర్కుంటున్నారు. ఆయనే ఒక పార్టీకి అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. కేటీఆర్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్నారు. కవిత లిక్కర్ కుంభకోణం కేసులో మునిగినోయారు. హరీష్ రావు గతి కూడా అంతే ఉంది. కాబట్టి వీళ్ళు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైనటువంటి వ్యక్తులు. వీళ్ళు వాళ్ళ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఆ విచారణలు పూర్తి అయ్యేంతవరకు కూడా వీళ్ళు పదవుల్లో కొనసాగకుండా ఉండాలని భారతీయ జనతా పార్టీ పక్షాన నేను డిమాండ్ చేస్తున్నాం.మరోవైపు కవిత లేఖ "లీక్ అయిందని కాదు" బాధ ు డీలు మాట బయట పడింది అన్నది బాధ. జరుగుతున్న వ్యవహారం అంతా కూడా ు కుటుంబంలో నలుగురు నడుమ ఇదే ప్రధాన అంశం. ఈ ప్రధాన అంశంలో షర్మిల బాట కవిత పడతారా? లేకపోతే బయట పడతరా? అన్నదే ముఖ్య అంశం. కాబట్టి ఈ రెండు రాజకీయ పార్టీలని మేము జనం ముందు దోషులుగా నిలబెడుతూ వస్తున్నాం. వీళ్ళు కలిసి ఎలా దోచుకుంటున్నారు, అధికారంలోకి వచ్చి దోచుకున్న వాళ్లని ఎలా కాపాడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారో అనే విషయాలను విషయాలను, ఒక బాధ్యతాహితమైన జాతీయ రాజకీయ పార్టీగా మేము వీళ్ల బ్రతుకులు బట్టబయలు చేయడం కోసం బయట పెడుతున్నాం.రాజకీయ పార్టీల నడుమ డీల్ కుదిరిందని, నాయకుల నడుమ రాజీ జరిగిందని నేను ముందే చెప్పాను. ఆ వ్యవహారం బయటకు ఎలా పొక్కిందని చెప్పని నలుగురు నడుమ తర్జన బర్జనలు నెలకొన్నాయి. అసలు వామపక్షాలు ఏరోజు కూడా ఉగ్రవాదుల దాడులను ఖండించలేదు. నామమాత్రంగా కూడా ఖండించడం కాదు, కార్యచరణను ఖండించలేదు. ఇలా నిలదీయని వ్యక్తులు, రాజ్యాంగం పైన నమ్మకం లేనటువంటి వ్యక్తులకి, సంస్థలకి మద్దతుగా ఈ కమ్యూనిస్టులు మాట్లాడటం ఉంది. కాబట్టే దేశంలో ఒక్కొక్క రాష్ట్రంలో వాళ్లు తుడిచిపెట్టుకపోయారు.ఇలా కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రల వ్యవహారంపై నేను మాట్లాడటం మొదలుపెట్టాను, మాట్లాడిన తర్వాత ఒక్కొక్క అంశం బయటకు వస్తుంది. బయటకు వచ్చిన తర్వాత ు ఏం జరుగుతోందో వేచి చూడాల్సిందే నన్నారు

# దివంగత ప్రధాని జవహర్ లాల్ సేవలు చిరస్మరణీయం

- నవ భారతావనికి దృఢమైన పునాది వేసిన నెహ్రూ
- కాంగ్రెస్ చరిత్ర చెరిపివేయాలని చూస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ
- సైన్యం బలమైన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్న బిజెపి సర్కార్
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే,27,,(నగరనిజం): దేశాభివృద్ధిలో దివంగత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం కాగా, నవ భారతావనికి దృఢమైన పునాది వేసిన ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. దిగంగత ప్రధాని జవహర్ లాల్ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ చరిత్ర చెరిపివేయాలని చూస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ పై యుద్ధం విరమింపజేసి భారత సైన్యం బలమైన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీల కుటుంబ చరిత్రను కించపరిచేలా ప్రచారం చేస్తున్న బిజెపి నేతలు పూజ్య బాపూజీ మహాత్మగాంధీని చంపిన వారు గాడ్సే వారసులని ఎద్దేవా చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంతో సంబంధంలేని నరేంద్ర మోడీ, అమిత్ షా వంటి నేతలు దేశంలో కులాలు, మతాలు, ప్రాంతాలు, వర్గాలుగా విభజించి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నట్లు విమర్శించారు. అయితే దేశాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ కు దక్కుతుండగా, దేశాన్ని దివాలా తీయించి అప్పుల ఊబిలోకి నెట్టుతున్న బిజెపి అంబానీ ఆదానిలా కొమ్ము కాస్తూ రూ లక్షల కోట్లు కట్టబెడుతున్నట్లు తెలిపారు. అయితే పదహారేళ్లపాటు ప్రధానిగా పనిచేసిన నెహ్రూ నూతన సాంకేతికతను అందుబాటులోకి తేగా, ఆధునిక భారత్ గా తీర్చిదిద్ది అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ఖ్యాతినీ తెచ్చి పెట్టినట్లు గుర్తు చేశారు. వ్యవసాయం, పరిశ్రమల స్థాపన, విద్య, ఆరోగ్యం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించినట్లు చెప్పారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రణాళికలు రచించి ప్రతి ఒక్కరి కి అభివృద్ధి ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కు దక్కుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు ఆజార్, గాడిపల్లి శీను, నంగునూరు సత్యనారాయణ, దప్పు గణేష్, కన్నా యాదవ్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, గుంటూరు లక్ష్మణ్, శివులు, జహీర్, దాతర్ పల్లి లక్ష్మణ్, గుంటుకు మహేష్, రమేష్, అరుణ్ ,బాలు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కౌకుంట్ల జడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మే 27 (నగరనిజం ప్రతినిధి):మహబూబ్ నగర్ కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-93 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం రోజు నిర్వహించారు.33 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారు అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని సంబురపడ్డారు.తమ గురువులు రామ్ రెడ్డి,జగదీశ్వరయ్య,సురేష్ బాబు , నరసింహారెడ్డి లను శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# చేవెళ్ల నియోజకవర్గం టిడబ్ల్యూజెఎఫ్ కార్యవర్గ నియామకం

- టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా చేకూరి రాజు,
- ఉపాధ్యక్షుడు మహేష్ కార్యదర్శి, జయచంద్ర ఏకగ్రీవ తీర్మానం,
- జర్నలిస్టుల హక్కులకు ఆత్మగౌరవానికై పని చేస్తామని హామీ,,





మొయినాబాద్ మున్సిపాలిటీ మే 27 (నగర నిజం)తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ చేవెళ్ల నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది చేవెళ్ల నియోజకవర్గం టి డబ్లు జె ఎఫ్ అధ్యక్షుడిగా మొయినాబాద్ సూర్య రిపోర్టర్ చెగూరి రాజు, కార్యదర్శిగా చేవెళ్ల నియోజకవర్గం నవతెలంగాణ రిపోర్టర్ జయచంద్ర, ఉపాధ్యక్షులుగా మహేష్ ఆదాబ్ హైదరాబాద్ లను ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ కౌన్సిల్ మెంబర్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి రెవెన్యూలో నియోజకవర్గం కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నాయకులు హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గం లోని షాబాద్ శంకర్పల్లి మొయినాబాద్ చేవెళ్ల మండలంలో నుండి వివిధ సంస్థల్లో పనిచేసినటువంటి రిపోర్టర్లు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు నూతనంగా కమిటీని ఏర్పాటు చేసుకొని ఈ కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ టీ డబ్ల్యూ జె ఎఫ్ ఎప్పుడు నిరంతరం ప్రజల పక్షాన జర్నలిస్టుల పక్షాన నిలబడి కలబడి పోరాడుతుందని ఏ నమ్మకంతోనైతే రాష్ట్ర జిల్లా నాయకులు నియోజకవర్గంలో కమిటీని ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పజెప్పారు వారందరి నమ్మకాన్ని బొమ్మ చేయకుండా ఎల్లవేళలా జర్నలిస్టుల హక్కులకై వారి ఆత్మగౌరవం కోసమై అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ చెవిలో నియోజకవర్గం టి డబ్బులు జేయఫ్ నూతన కమిటీ అధ్యక్షుడు చేకూరి రాజు సూర్య రిపోర్టర్ కార్యదర్శి గోదావరి జయచంద్ర నవ తెలంగాణ శంకర్పల్లి రిపోర్టర్, కోశాధికారి ఎరుపుల ఆనంద్ దిశా చేవెళ్ల మండల్, ఉపాధ్యక్షులు ఆసన్న గారి మహేష్ ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ చేవెళ్ల, రెండవ ఉపాధ్యక్షులుగా మన్మరి మురళి క్యూ న్యూస్ శంషాబాద్, మూడవ ఉపాధ్యక్షులు జూకంటి నరేందర్ విజయ క్రాంతి, సహాయ కార్యదర్శి కర్రోల్ల శ్రీధర్ వార్త రిపోర్టర్ మొయినాబాద్, రెండవ సహాయ కార్యదర్శి పాలాది జగదీష్ ఆదాబ్ హైదరాబాద్, గౌరవ అధ్యక్షులు గుడిదే చంద్రశేఖర్ దిశా, ప్రచార కార్యదర్శి శివగండ్ల శేఖర్ చేవెళ్ల, రంగారెడ్డి జిల్లా కమిటీకి ప్రతిపాదితులు గడిగే రఘునందన్ గౌడ్ నవతెలంగాణ, మాడిశెట్టి రాజశేఖర్ సూర్య, రాష్ట్ర కౌన్సిల్ ప్రతిపాదికలు , పోట్ట రమేష్ నవతెలంగాణ, జిల్లా సీనియర్ బ్యూరో రిపోర్టర్లు గణేష్, జిల్లా సెక్రెటరీ సైదులు, కౌన్సిల్ మెంబర్ దేవేందర్, జిల్లా కమిటీ నరసింహారెడ్డి, సీనియర్ రిపోర్టర్ దిశా బ్యూరో సురేష్, జిల్లా స్టాపర్ ఆంధ్రజ్యోతి శ్రీనివాస చారి, రాజేంద్రనగర్ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు కార్యదర్శి బుచ్చన్న ఉపాధ్యక్షులు నరసింహ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ అకాల మరణం

- మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ, మాజీ టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్.



ఖమ్మం: మే 27, ( నగర నిజం బ్యూరో ): వైరా మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ మదన్ లాల్ అకాల మరణం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు. మదన్ లాల్ ఆత్మకు శాంతి చేకూరాలని మరియు వారి కుటుంబ సభ్యులకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

# మదన్ లాల్ మృతికి మంత్రి పొంగులేటి సంతాపం



ఖమ్మం: మే 27, ( నగర నిజం బ్యూరో ):వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గతంలో వైసీపీ, బీఆర్ఎస్ లో ఉన్నపుడు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మదన్ లాల్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు.

# పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్థంతి సందర్భంగా నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం: మే 27, ( నగర నిజం బ్యూరో ) : ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి వర్థంతి సందర్భంగా వారి చిత్ర పటానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఖమ్మం కార్పొరేషన్అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్

- పూనకొల్లు నీరజ





ఖమ్మం: మే 27, ( నగర నిజం బ్యూరో ):ప్రజల అవసరాలు అనుగుణంగా డ్రైన్లు మరియు రోడ్ల సౌకర్యాన్ని కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మట్టి రోడ్డు లేకుండా సీసీ రోడ్లు మరియు సీసీ డ్రైవర్ల నిర్మాణం పూర్తి చేయాలని వారి యొక్క ఆకాంక్షను నెరవేస్తూఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 58వ డివిజన్ రాపర్తి నగర్ -2 వివేకానంద నగర్, దొరన్న కాలనీ. నందు జరుగుతున్న అభివృద్ధి పనులను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పరిశీలించారు.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకుఎక్కడ ఏ అవసరం ఉందో గమనించి అవసరానికి తగ్గ ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో పార్టీలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తుమ్మల నాగేశ్వరరావు గారిని స్థానిక ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నాంపల్లి శంకరయ్య, బేబీ పబ్లిక్ హెల్త్ డి ఈ నవీన్ కుమార్ అనిత మున్సిపల్ ఏఈ వలి వర్కింగ్ స్పెక్టర్ ప్రేమ్తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు నరేష్‌కు ఆర్థిక సహాయం



ఖమ్మం: మే 27, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : వైఎస్ఆర్ నగర్ కు చెందిన మంచికంటి నరేష్ (55) కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయ్యి దెబ్బలు తగిలి చికిత్స పొందుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు వైఎస్ ఆర్ నగర్ లో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం చేసి మీకు మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన తోటి ఉద్యమకారుడు, బిసి సంఘ నాయకులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ వారి వెంట నాయి బ్రాహ్మణ నగర కమిటీ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సిఫారసుతో పేరుపల్లి వాసి అత్యవసర వైద్య చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్ వోసీ పత్రం మంజూరు



ఖమ్మం: మే 27, ( నగర నిజం బ్యూరో )పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు కీమోథెరపీ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) ద్వారా రూ. 2. 50 లక్షలకు ఎల్ వోసీ పత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైంది. ఇటీవల కేన్సర్ బాధితుడి కుటుంబ సభ్యులు ఎంపీని కలిసి అత్యవసర వైద్య చికిత్స పొందేందుకు తమ వద్ద ఆర్థిక స్థోమత లేదని ఆదుకోవాలని వేడుకోగా వెంటనే స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి హైదరాబాద్ లోని నిమ్స్ లో కీమోథెరపీ చికిత్స కోసం ఈ మేరకు రూ. 2,50,000లను మంజూరు చేయించారు. కాగా మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఎల్ వోసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. చికిత్స విజయవంతం కావాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పేరుపల్లికి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు, అతడి కుటుంబ సభ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# రంగారెడ్డి జిల్లా భారతీయ కిసాన్ సంగ్ శిక్షణ తరగతులు

- "జిల్లా అధ్యక్షులు సామ మాధవ్ రెడ్డి"





మొయినాబాద్, మే 27(నగర నిజం):మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా భారతీయ కిసాన్ సంగ్ అధ్యక్షులు శ్రీ సామ మాధవరెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ కిసాన్ సంగ్ జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ ముదిగంటి శ్రీధర్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ప్రచార శ్రీ మాదిరెడ్డి రాజిరెడ్డి గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గజేంద్ర గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ నోముల గోవర్ధన్ రెడ్డి జిల్లా మహిళా ప్రముక్ శ్రీమతి రమాదేవి మరియు అందాపూర్ కిసాన్ సంఘ్ అధ్యక్షులు బాత్కు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంగ్ ప్రాథమిక సంకల్పం సంఘ యొక్క ఆచారాలు విధానాలు మరియు గ్రామ కమిటీల పని విధానం సంగ్ యొక్క రీతి నీతి లను వివరించారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ షాబాద్ చేవెళ్ల మంచాల్ కడ్తాల్ మహేశ్వరం షాద్నగర్ కందుకూర్ మండల అధ్యక్షులు కార్యదర్శులు గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# గతంలో కంటే ఈ సంవత్సరం అధిక మొత్తంలో 2. 75.392. మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు - కలెక్టర్ రాహుల్ రాజ్ -



మెదక్ బ్యూరో/ నగర నిజం, : మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు నిర్వహణపై ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 02 లక్షల 75 వేల 392 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 66,133 మంది రైతులకు 501 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గత సంవత్సరం ఇదే సమయానికి రెండు లక్షల 48 వేల 374 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసి 57657 మంది రైతులకు 423.73 కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది అన్నారు. గతంలో కంటే మెరుగ్గా జిల్లాలో కొనుగోలు ప్రక్రియ నిర్వహించినట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడవద్దని భరోసా కల్పించారు.క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి ధాన్యం కొనుగోలులో ఎటువంటి అసౌకర్యం కలవకుండా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

# పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు.



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్ : మండల్ వెంకటాయపల్లి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ గారితో మనోహరాబాద్ మండలం బిజెపి నాయకులు రాష్ట్ర సర్పంచుల పురం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ వరగంతం సాయిబాబా మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి కల గ్రామ అధ్యక్షులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల కృష్ణ కొల్లూరి నరేష్ గౌడ్ సోషల్ మీడియా గిరీష్ తదితరులు ఎంపీ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం
తెలుగు దిన పత్రిక
28 బుధవారం,మే,2025

# మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు



మెదక్ బ్యూరో/నగర నిజం: జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ చిన్నకోడూరు మండలంలోని గంగాపూర్ మరియు చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు వేగాంతం చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు.

# నూతనంగా బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, సీఐ నరసింహా రాజుకి శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య



కూకట్పల్లి, మే, 27,(నగర నిజం ప్రతినిధి నగేష్) :కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ ఏసీపీగా పి.నరేష్ రెడ్డి, సీఐగా టి.నరసింహ రాజు నూతనంగా బాధ్యతలు చేపట్టారు.కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మంగళవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి పూలదండ వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ బాలానగర్ జోన్ లోని ప్రజలందరు ఏలాంటి సమస్యలు,ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలని సూచించారు.బాలానగర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ నరసింహారాజును ఇటీవల ఉత్తమ ఇన్స్పెక్టర్ గా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి నుండి అవార్డు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ధనుంజయ్ చారి, నాగుల అంజిబాబు,చంద్రకాంత్ రెడ్డి, ఆనందరావు,సికిందర్ బాబా,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పననే మనోహర్ రెడ్డి లక్ష్యం

- ఈనెల 29న జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాణిక్ రావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 27 నగర నిజం : తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ సంకల్పనే భయ్యాని మనోహర్ రెడ్డి లక్ష్యమని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాణిక్యరావు అన్నారు.తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగంచేసుకోవాలని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మండల్ కురువ సంఘం ఉపాధ్యక్షుడు మాణిక్ రావు అన్నారు. ఈ సందర్భంగా మాణిక్యరావు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈ జీ ఎం ఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అర్హతగా పది,ఇంటర్,డిగ్రీ , పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. ఇట్టి జాబ్ మేళా నిర్వహించిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి మాణిక్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# నేడు రంగాపూర్ గ్రామానికి ఎమ్మెల్యే రాక కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

- రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి మే 27 నగర నిజం బుధవారం ఉదయం 8:30 గంటలకు నందిగామ మండల పరిధిలోని రంగాపూర్, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేయడానికి. ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వస్తున్నట్లు రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్ తెలిపారు.

# బంట్వారం నూతన ఎస్సైని కలిసిన ఎం ఆర్పీ ఎస్ నాయకులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 27 నగర నిజం :వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన, ఎస్ ఐ విమలను కలిసిన ఎం ఆర్ పీ ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పీ,ఎస్ ఇంచార్జి భరత్ కుమర్, ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షులు పెద్ద శ్రీశైలం, మరియు శ్రీనివాస్ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి చిత్రపటాన్ని బహుకరించిన మాజీ సర్పంచ్



మే 27,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి,కవిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు దమగ్నపూర్ గ్రామంలో మంగళవారం రోజు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవవం పురస్కరించుకొని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటేష్,ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి చిత్రపటాన్ని బహుకరించారు.అనంతరం వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి : సీఎం రేవంత్ రెడ్డి

- పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది
- ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి
- మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి
- నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలీ
- వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి
- వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పంట వివరాలు సమర్పించాలి
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం









మెదక్ బ్యూరో: నగర నిజం, 27 మే, 2025ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళ వారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు.వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్దం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జీలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు.తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు.ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు.భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు.ఈ వీడియో సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి, అగ్రికల్చర్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 27 నగర నిజం :అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, వ్యవసాయం మరియు ఋతుపవన సంసిద్ధత పై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేదవారికి అందేలా చూడాలన్నారు. రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల అకాల వర్షాలు కురియడం వల్ల మరి ధాన్యం తడిసే ప్రమాదం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రైతులకు కూడా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. భూభారతి చట్టమే కాదు ప్రజల చుట్టమని ముఖ్య మంత్రి తెలిపారు. భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న వాటికి సంబంధించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇళ్లను ప్రజలు సందర్శించేలా చూడాలని ఆయన తెలిపారు.జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్య మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ లు, జిల్లా స్థాయి అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యల ప్రదకారంలో పరిష్కారంలో తమ పనితనాన్ని నిరూపించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.వర్షాలు కురిసే సమయంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, ఇంచార్జ్ డిసిఎస్ఓ తూక్యా నాయక్, డిఎంసిఎస్ రాము, డిసిఓ నాగార్జున, డిఎంఓ సారంగపాణి హౌసింగ్ పిడి కృష్ణయ్య, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పంచవటికాలనీనూతన అధ్యక్షుడిగా భూక్య మణిరాం నాయక్ ఎన్నిక

- కార్యదర్శిగా దొండపాటి ఆంజనేయులు



మేడిపల్లి,మే27 (నగరనిజం) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి పంచవటికాలనీనూతన కార్యవర్గ ఎన్నికలు కాలనీ వాసుల సమక్షంలోసోమవారం నిర్వహించారు.ఓటింగ్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికలలో కాలనీ అధ్యక్షుడిగా భూక్య మణిరాం నాయక్, ప్రధాన కార్యదర్శిగా దొండపాటి ఆంజనేయులు విజయం సాధించారు. కోశాధికారిగా రేవనూరి నరేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా శ్రీశ్రీశ్రీ పంచవటి వి ఘ్నశ్వర ఆలయ కమిటీ అధ్యక్ష పదవి ఎన్నికలో వంగ శ్రీనివాస్ రెడ్డి, ముక్తేశ్వర్రెడ్డిలకు సమానంగా ఓట్లు రావడంతో ఇద్దరికి చెరో ఏడాది ఉండేవిదంగా నిర్ణయించారు. ప్రధాన కార్యదర్శిగా ఏటూరి విద్యాధర్ శర్మ, కోశాధికారిగా వాసుదేవమూర్తిలుగెలుపొందారు. ఈ ఎన్నికల ప్రక్రియను కమిటీ సభ్యులు కె.శంకరచారి, వరకల శ్రీనివాస్, బోటిక శ్రీనివాస్, వేముల సుమేష్ గౌడ్. సేవకుల గీతా,బచ్చు సాగర్ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ... కాలనీ ఆలయ ప్రాంగణంలో జరిగిన ఎన్నికలలో తమ పై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు కాలనీవాసులకు కృజ్ఞతలు తెలిపారు. కాలనీ, ఆలయ అభివృద్ధికి తమవంతు బాధ్యతగా కృషి చేస్తామని. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి అభివృద్ధికితోడ్పడతమన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలనుపరిష్కరిస్తమన్నారు.త్వరలోనే పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నియమించుకోని సాధరణ సర్వసభ సమావేశం నిర్వహిస్తామన్నారు.

# వెంకటాయిపల్లిలో నూతన పోస్టాఫీసును ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావ్

- ముందుగా తూప్రాన్ మహంకాళి దేవాలయం లో ప్రత్యేక పూజలు
- కేసీఆర్ కూతురు కవిత పార్టీ పెట్టడం ఓ పెద్ద డ్రామా
- తెలంగాణలో ప్రజాధనాన్ని 10 సంవత్సరాల పాటు కొల్లగొట్టారు
- ఇప్పుడు సామాజిక తెలంగాణ పేరుతో రెండవ పార్టీగా కవిత అవతారం



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్, మే 27.తూప్రాన్ లోని శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహాకాళీ దేవాలయం లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిష్టాపూర్ గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద ఆయనకు కిష్టాపూర్ ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వెంకటాయపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాంచ్ పోస్టాఫీసును ఎంపీ రఘునందన్ రావు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వెంకటాయిపల్లి లో పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని తాజా మాజీ సర్పంచ్ లంబ వెంకటమ్మ కుమారుడు లంబ రమేష్ యాదవ్ ప్రజలు కోరగా పోస్ట్ ఆఫీసులను మంజూరు చేయడం జరిగిందన్నారు. పోస్ట్ ఆఫీస్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల అవసర నిమిత్తం అనేక స్కీములను కల్పించారన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలకు సుకన్యా యోజన, పి ఎం జె వై, రెండు రూపాయల స్కీము ఇలా అనేక ఆసక్తికర పథకాలను ప్రవేశపెట్టాడని పేర్కొన్నారు. వాటిని పల్లెటూరి ప్రజలు సద్వినియోగ పర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ప్రెసిడెంట్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గజ్వేల్ ఇన్చార్జి సాయి, సర్పంచ్ ల ఫోరం తాజా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ నర్సోజి, కంటాయపాలెం వేణుగోపాల్, తాటి విట్టల్, మున్సిపల్ ప్రెసిడెంట్ జానకి రాం గౌడ్, లంబ రమేష్, పిట్ల పోచయ్య, మధుసూదన్ రెడ్డి, సంఖ్య యాదగిరి, నరసింహ రెడ్డి, మధు, శ్రీనివాస్, గట్టు అమర్ గుప్త, మనోహర బాద్ ఆయిలయ్య యాదవ్, పలువురు బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రేమలో మోసపోయి ఆత్మహత్య చేసుకున్న యువకుడు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 27 నగర నిజం : వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోనీ చిట్టిగిద్ద గ్రామానికి చెందిన సందీప్ (23) ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబీకులు తెలిపారు. కుటుంబికులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మూడు సంవత్సరాలుగా ప్రేమించిన అమ్మాయి నివ్వు నాకు వద్దు చనిపో అని చెప్పడంతో మనస్తాపానికి గురై సోమవారం సాయంత్రం పోలంలో చెట్టుకి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అమ్మాయి టార్చర్ భరించలేకనే నా కొడుకు చనిపోయాడని కన్నీళ్లు పెట్టుకున్నా మృతుని తల్లి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న నవాబుపేట్ పోలీసులు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

- ఈనెల 29న తాండూర్ లో మెగా జాబ్ మేళా
- మెగా జాబ్ మేలను విజయవంతం చేయాలని అధికారులను సూచించిన కలెక్టర్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 27 నగర నిజం : తాండూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 29న తాండూరులో నిర్వహించే జాబ్ మేళాను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఈనెల 29న తాండూర్ లో నిర్వహించే జాబ్ మేళా పై తాండూరు శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి తో కలిసి జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో ఉపాధి కల్పన మరియు మార్కెటింగ్ మిషన్ (ఇజీఎంఎం) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతుందన్నారు. 52 పారిశ్రామిక రంగాల్లో 11 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 29న తాండూర్ లో నిర్వహించే జాబ్ మేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని జాబ్ మేళాకు విచ్చేసే నిరుద్యోగులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. తాండూరు శాసన సభ్యులు బి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పం మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో తాండూర్ లోని వినాయక కన్వెన్షన్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు సమాచారాన్ని చేర వేసేందుకు అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఇలాంటి జాబ్ మేళాల ద్వారా మంచి అవకాశాలు కల్పించే వారమవుతామని ఆయన అన్నారు. జాబ్ మేళాలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా స్టాళ్లను ఏర్పాటు చేసి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఇజీఎంఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణన్, జెడిఎం సతీష్, తాండూర్ సిడిపిఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహరెడ్డి, ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

- సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలి
- ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి
- చిన్న చిన్న సమస్యలతో రోగులకు ఇబ్బంది కలిగించొద్దు
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 27 నగర నిజం : ప్రైవేటు ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు.సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.మంగళవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆసుపత్రి నిర్వహణ, మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై వైద్య అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆసుపత్రి నిర్వహణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రోగులకు సౌకర్యవంతంగా ఉండేలా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోజులకు ఆలా అధికంగా ఉండే విధంగా ఆవరణలో మంచి మొక్కలతో సుందరీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి బ్లాక్ లో అందుబాటులో ఉండే వివిధ విభాగాల వైద్యుల వివరాలు ఉండే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు. చిన్న చిన్న సమస్యలతో రోగులకు అసౌకర్యం కల్పించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో కావలసిన సౌకర్యాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులలో బ్లాక్ ల వారీగా ప్రతి గదికి (సంఖ్య) నంబరింగ్ చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఆస్పత్రుల్లో గోడల పైన పోస్టర్లను ప్రదర్శించకుండా ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల సూచించారు. పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న మార్చురీ (శవాల గది) ని విస్తీర్ణం చేసి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్ ను ఆదేశించారు. ఏరియా ఆసుపత్రికి పూర్తిగా శుభ్రం చేసి వైట్ వాష్ చేయించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని పరిసరాలను అదేవిధంగా వివిధ విభాగాల గదులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ తో పాటు వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లిఖార్జున్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామచందర్ రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, వైద్య అధికారులు ఉన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పననే...



- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లక్ష్యం...
- ఈనెల 29న జరిగే మెగా జాబ్ మేళానుసద్వినియోగం చేసుకోవాలి...
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాణిక్ రావు..

నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 27ం:::తాండూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పననే ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లక్ష్యం అని బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాణిక్ రావు అన్నారు. తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మండల్, కురువ సంఘం ఉపాధ్యక్షుడు మాణిక్ రావు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు.ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అర్హతగా పది,ఇంటర్,డిగ్రీ , పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు.ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గం లో నాలుగు మండలాల్లో యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి జాబ్ మేళా నిర్వహించిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని మండల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మానికిరావు తెలియజేశారు.

# పాన్‌గల్ మండలంలో పలు గ్రామాలు పర్యటించి గ్రామస్థాయి కమిటీలు ఎన్నిక

- మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ - మాజీ జెడ్పిటిసి కేతపల్లి రవి





వనపర్తి జిల్లా: నగర నిజం మే 28 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు ) పానగల్ మండలంలోని రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశం మేరకు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కమిటీల ఏర్పాటుకు ఎన్నుకోవడం జరిగింది . మంగళవారం నాడు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్. పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల ఈ విధంగా పలు గ్రామాలో సమావేశాలు నిర్వహించారు. మల్లాయిపల్లి, చింతకుంట, మాందాపూర్, రాయినపల్లి, కేతేపల్లి, తెల్ల రాళ్లపల్లి, జమ్మాపూర్, బండపల్లి, అన్నారం గ్రామాలలో పర్యటించి నూతన కమిటీల ఏర్పాటుకు సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయనిధి. చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కేతేపల్లి రవి. మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, నాయకులు పుల్లారావు. భాస్కర్ యాదవ్. మండల యూత్ అధ్యక్షుడు గిరిబాబు. జయరాములు సాగర్, విండో డైరెక్టర్ ఉస్మాన్ . వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు. జూపల్లి యువసేన నాయకులు. కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం భౌతికకాయనికి నివాళులు అర్పించి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన



**• ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ - బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు**

కల్వకుర్తి: నగర నిజం మే 28 తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామంలో వస్పుల శ్రీశైలం గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతు మంగళవారం రోజున తుది శ్వాస విడిచారు ఈ విషయం బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ 3,000 రూ " అదే విదంగా బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్ర నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ కార్యకర్తల సహకారంతో 15000 రూ"మొత్తం 18,000రూ " అందజేయడం తో పాటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో ఎర్ర నరోత్తమ్ రెడ్డి, ఎర్ర జనార్దన్ రెడ్డి, మండ్ల వెంకటయ్య,బత్తుల బాలకుమార్ గౌడ్,నాయకులు, గుమ్మడి రాజు, బ్రహ్మ చారి, గోసికె గిరి, గోసికె మధు,ఎర్ర ప్రదీప్ రెడ్డి , బందరి రాములు మధూరి శ్రీను, మల్తుంకర్ నగేష్,పిరికిరాల కృష్ణ , గుమ్మడి రామకృష్ణ,గొల్ల రాజు,చినుకుంట్ల రాజు,బత్తుల బాలకృష్ణ, గోసికే శ్రీను,, గోసికె మల్లేష్,,పిరికిరాల రవీందర్ ఉదరి కృష్ణయ్య, , ఉదరి పార్వతాలు, , పిరికిరాల శిలారి, వంకూరి శ్రీరాములు.కుమ్మరి యాదయ్య.తదితరులు పాల్గొన్నారు..

# కల్వకుర్తి నియోజకవర్గం తురక్కలపల్లి గ్రామంలో





**• ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ**

కల్వకుర్తి : నగర నిజం మే 28 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామంలో మంగళవారం నాడు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ బీరయ్య,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ బీసీ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,బిఆర్ఎస్వి వైస్ ప్రెసిడెంట్ నాగరాజు,మల్లయ్య,పరుషరాములు, వెంకటయ్య,సత్యనారాయణ,రాముల, సైదులు,అంగన్వాడి టీచర్ అలివేలు,ఆశ వర్కర్లు చంద్రకళ, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి కమిటీలు వేసిన మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొల్లాపూర్ మే 27 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నియోజకవర్గ పరిధిలోని పానగల్ మండలంలోని రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అదేశాలమేరకు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. మంగళవారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్. పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. మల్లాయిపల్లి, చింతకుంట, మాందాపూర్, రాయినపల్లి, కేతేపల్లి, తెల్ల రాళ్లపల్లి, జమ్మాపూర్, బండపల్లి, అన్నారం గ్రామాలలో పర్యటించి నూతన కమిటీల ఏర్పాటుకు సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయనిధి. చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పిటిసి కేతేపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు నాయకులు పుల్లారావు. భాస్కర్ యాదవ్. మండల యూత్ అధ్యక్షుడు గిరిబాబు, జయరాములు సాగర్, విండో డైరెక్టర్ ఉస్మాన్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి యువసేన నాయకులు. కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లో మెగా జాబ్ మేళా

**• నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పననే ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లక్ష్యం**

**• ఈనెల 29న జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి**


**• తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కచ్చి ఓవైస్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 27 :నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పననే తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి లక్ష్యం అని తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కచ్చి ఓవైస్ అన్నారు. తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఈనెల 29న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కచ్చి ఓవైస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈ జీ ఎం ఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది (10,000) వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అర్హతగా పది,ఇంటర్,డిగ్రీ , పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గంలోని యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. ఇట్టి జాబ్ మేళా నిర్వహించిన జనహృదయనేత తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని తాండూరు నియోజకవర్గ టిపిసిసి సోషల్ మీడియా ఇన్చార్జ్ కచ్చి ఓవైస్ అన్నారు.

# గోహత్యలను అరికట్టాలి భారతీయ జనతా యువ మోర్చా...





మెదక్ బ్యూరో/ నగర నిజం: బీజేవైఎం మెదక్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకుగోవుల అక్రమ రవాణాను అరికట్టలని గోవులని కాపడాలనిమెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె సాయి ముదిరాజ్ తూప్రాన్ డి.ఎస్.పి , తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ,తూప్రాన్ సబ్ ఇన్స్పెక్టర్ గారికి,గోహత్యలని ఆరికట్టాలని, చెక్ పోస్ట్ లు పెట్టాలని గోహత్య చట్టాలని అమలుపరచలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది జిల్లా నాయకులు మన్నె సాయి ముదిరాజ్ మాట్లాడుతూ హిందూ మతం ప్రకారం ఒక్క గోమాత అంటే కోటి దేవతలతో సమానంగా పూజిస్తామని అలాంటి గోమాతలని చంపడం చాలా బాధాకరమని చెక్ పోస్ట్ లు కట్టుదిట్టడం చేయాలనీ,అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలనీ గోమాతలని కాపాడాలని గోరక్షణ చేసే గోరక్షకులపై దాడులు జరిపే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ తూప్రాన్ పట్టణ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్ ,మండల అధ్యక్షుడు పిట్ల పోచాయి ముదిరాజ్ BJYM జిల్లా నాయకులు కార్తీక్ గౌడ్ గారు, BJYM పట్టణ అధ్యక్షులు వెంగలి నవీన్, ప్రధాన కార్యదర్శి శరత్ , బజరంగదళ్ అధ్యక్షుడు సంతోష్ సీనియర్ నాయకులు సాయిబాబా యాదవ్ , బీజేవైఎం వంశీ ముదిరాజ్, శ్రవణ్ బీజేవైఎం ,బిజెపి మరియు హిందూ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బెల్లి లలిత మరణం అణగారిన వర్గాలకు తీరనిలోటు - గుర్రంపల్లి శామ్యూల్ రాజ్

**• బెల్లి లలిత 26వ వర్ధంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద లలిత చిత్రపటానికి నేతల నివాళి**



రాజేంద్రనగర్, మే 27(నగరనిజం ప్రతినిధి):బెల్లి లలిత మరణం అణగారిన వర్గాలకు తీరని లోటు వంటిదని బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుర్రంపల్లి శామ్యూల్ రాజ్ అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న బెల్లి లలితను ఓర్వలేని పాలకులు కుట్రపూరితంగా అంతమొందించారని ఆయన మండిపడ్డారు. మంగళవారం నాడు దివంగత బెల్లి లలిత 26వ వర్ధంతిని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి గుర్రంపల్లి శామ్యూల్ రాజ్ తో పాటు ఆ పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. తెలంగాణ గాన కోకిలగా పేరుగాంచిన బెల్లి లలిత ఉద్యమకారిణిగా ప్రజల హృదయాలను దోచుకున్నారని చెప్పారు. స్పిన్నింగ్ మిల్లులో ఒక సాధారణ కార్మికురాలిగా జీవితాన్ని ప్రారంభించిన బెల్లి లలిత ప్రజా ఉద్యమాలే ఊపిరిగా చేసుకొని నిరంతరం ప్రజల సమస్యలపై పోరాటం సాగించిన గొప్ప యోధురాలని కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న బెల్లి లలితను అప్పటి పాలకులు ఉద్దేశ్య పూర్వకంగా దారుణంగా హత్య చేశారని గుర్రంపల్లి శామ్యూల్ రాజ్ ఆరోపించారు. బెల్లి లలిత ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి చంద్రశేఖర్, ఎం మహేష్, ఎద్దు సుందర్రావు, షాబాద్ రవి, మక్తల్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తాం రైతులు ఆందోళన వదు

**• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా: నగర నిజం మే 28 వనపర్తి జిల్లా యాసంగిలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తెలియజేశారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు ఇంకా వరి కోతలు ప్రారంభించని రైతులు వెంటనే కోతలు ప్రారంభించి వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఇంకా ఆలస్యం చేస్తే ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్ఫాలిన్ లు అందుబాటులో ఉన్నాయని, వర్షానికి వడ్లు తడిచిపోకుండా కప్పి ఉంచాలని తెలియజేశారు. ప్రస్తుతం కొన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తి అయినందున అక్కడి నుండి కొనుగోలు చేయాల్సిన సెంటర్లకు లారీలు పంపడం జరుగుతుంది కాబట్టి ఇకనుండి లారిల కొరత ఉండదన్నారు. మంగళవారం నాడు 250 లారీలు ధాన్యం రవాణా జరిగింది. రోజుకు 150 లారీల ధాన్యం దించుకునే విధంగా మిల్లులు, గోదాములు తో పాటు హమాలీలలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 08546- 233525 కు ఫోన్ చేయాలని సూచించారు. హెల్ప్ లైన్ నెంబర్ 24/7 పనిచేస్తుందని తెలిపారు.జిల్లాలో మరో 45 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, ఇది వారం పది రోజుల్లో చివరి గింజ వరకు కొనుగోలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.గత యాసంగి సీజన్లో మే 27 నాటికి వనపర్తి జిల్లాలో 82 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేస్తే ఈ సంవత్సరము ఈరోజు నాటికి మునుపెన్నడూ లేని విధంగా 2,25,564 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇది మూడు రెట్లు అధికం. ఇప్పటి వరకు 32 వేల మంది రైతుల నుండి 2,25,564 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి ట్రక్ షీట్ పూర్తి అయిన వాటికి రూ. 418 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి త్వరలోనే బోనస్ సైతం జమ చేయడం జరుగుతుందన్నారు.

# మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు పట్ల మద్దిలేటి మాదిగ హర్షం

**• రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తోపాటు ప్రధాని నరేంద్ర మోడీకి మద్దిలేటి కృతజ్ఞతలు**





రాజేంద్రనగర్, మే 27(నగరనిజం ప్రతినిధి):వర్గీకరణ లక్ష్యసాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మాదిగ జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డులు ప్రకటించడం పట్ల ఎమ్మార్పీఎస్ జాతీయ నేత మద్దిలేటి మాదిగ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంగళవారం నాడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డును అందుకోవడం మాదిగలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఏబిసిడి వర్గీకరణ లక్ష్యసాధన కోసం మందకృష్ణ మాదిగ గడిచిన 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం సాగించారని మద్దిలేటి మాదిగ గుర్తు చేశారు. వర్గీకరణ లక్ష్యసాధన కోసం మూడు దశాబ్దాలుగా సాగిన పోరాటం ప్రపంచంలో మరొకటి లేదని మద్దిలేటి అభిప్రాయపడ్డారు. వర్గీకరణ లక్ష్యసాధన ధ్యేయంగా మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం చారిత్రాత్మకమన్నారు. మందకృష్ణ మాదిగ సాగించిన అలుపెరుగని పోరాటానికి సుప్రీంకోర్టు సైతం వెన్ను దన్నుగా నిలవడం పట్ల మద్దిలేటి మాదిగ ఆనందం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ కు పచ్చజెండా ఊపుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది మందకృష్ణ మాదిగ సాధించిన చారిత్రాత్మక విజయమని ఆయన కొనియాడారు. ఈ తరుణంలో మాదిగ జాతి ప్రజల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం పట్ల మద్దిలేటి మాదిగ ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము తోపాటు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు కృతజ్ఞతలు చెప్పారు. ఇది యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్న మద్దిలేటి మాదిగ ప్రకటించారు.

# చౌదరిగూడలో యువతి అదృశ్యం

**పోలీసులకు ఫిర్యాదు చేసిన తండ్రి శంకరయ్య**

**మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు**






రాజేంద్రనగర్, మే 27(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని చౌదరిగూడ గ్రామంలో ఓ యువతి అదృశ్యం మిస్టరీగా మారింది. అనారోగ్యంతో బాధపడుతున్న బక్క రజిని (26) ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి బక్క శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం... చౌదరిగూడ గ్రామానికి బక్కయ్య ఈనెల 25వ తేదీన పనిమీద బయటకు వెళ్ళాడు. ఆ సమయంలో శంకరయ్య కూతురు బక్క రజిని (26) ఇంట్లోనే ఉంది. అయితే సాయంత్రం పని ముగించుకొని శంకరయ్య ఇంటికి తిరిగి వచ్చేసరికి రజిని కనిపించలేదు. దీంతో కూతురు జాడ కోసం గ్రామం తో పాటు బంధువుల ఇళ్లల్లో వెతికాడు. రెండు రోజులపాటు కూతురు జాడ కోసం వెతికి అలసిపోయిన శంకరయ్య.... మంగళవారం నాడు శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. తన కూతురు రజినీ నరాల బలహీనత సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు ఆయన పోలీసులకు తెలిపారు.ఈ నేపథ్యంలో తండ్రి శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. రజిని 5.2 ఎత్తు, చామన చాయ రంగు కలిగి ఉంటుందని, తెలుగు భాష మాత్రమే మాట్లాడుతుందని తెలిపారు. ఎవరికైనా రజిని గూర్చి సమాచారం తెలిస్తే వెంటనే శంషాబాద్ రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# దేశవ్యాప్తంగా కృషి సంకల్ప్ అభియాన్ ప్రారంభం







హైదరాబాద్ / నగరనిజం : కేంద్ర వ్యవసాయం, రైతుసంక్షేమ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్తంగా రూపొందించిన కృషి సంకల్ప్ అభియాన్ ఈ నెల 29 నుంచి వచ్చే నెల 12 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు కేంద్ర వ్యవసాయం, రైతుసంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారని, ఐసిఏఆర్-సెంట్రల్ డ్రై ల్యాండ్ వ్యవసాయ పరిశోధన సంస్థ (సిఆర్ఐడిఏ) డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ ప్రచారం భారత వ్యవసాయ పరిశోధన మండలి జాతీయస్థాయి ప్రీ-ఖరీఫ్ సీజన్ విస్తరణలో భాగమని ఆయన వివరించారు. ఈ ప్రచారంలో 731 కేవికెలు (కృషి విజ్ఞాన కేంద్రాలు), 113 ఐసిఏఆర్ సంస్థలు, రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమ శాఖలు, వినూత్న రైతులు, అధికారులు పాల్గొంటారు. దేశవ్యాప్తంగా 1.5 కోట్ల మంది రైతులను ప్రత్యక్షంగా చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రచారం ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, ఆధునిక సాంకేతికతలు, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, నూతన ఉత్పత్తి విధానాలపై అవగాహన కల్పించనున్నారు. శాస్త్రవేత్తలు, ఐసిఏఆర్, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇతర శాఖల అధికారులు బృందాలుగా ఏర్పడి ప్రతి గ్రామాన్ని సందర్శిస్తారు. రైతులతో ప్రత్యక్షంగా చర్చలు జరిపి, మార్గనిర్దేశం చేస్తారు. సిఆర్ఐడిఏ నుంచి 25 మందికిపైగా శాస్త్రవేత్తలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లోని గ్రామాలను సందర్శిస్తారు. వర్షాధార వ్యవసాయానికి అవసరమైన సాంకేతికతలు, వ్యవసాయ చెరువులు, బీబీఎఫ్ ప్లాంటర్లు, పంటల నిర్వహణ పద్ధతులు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. కృషి సంకల్ప్ అభియాన్ ఏర్పాట్లపై సిఆర్ఐడిఏ లో సన్నాహక సమావేశం జరిగింది. దీనిని నోడల్ అధికారి డాక్టర్ కె. రవిశంకర్ సమీక్షించారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు, కార్యక్రమానికి సిద్ధంగా ఉన్నట్టు మీడియాకు నోడల్ అధికారి డాక్టర్ ఆర్. నాగార్జున కుమార్ తెలిపారు.




A big day. With all the smiles around, with the blessings, two families together, for one small boy creating a big impact. Sharing cakes with unknown kids of all ages. In the Miryala family… my father stood as the elder, I followed next, and now, our little Rudra steps into the light as the third-generation elder in the making.Three generations, one legacy, countless blessings.With deep gratitude and humility, we thank each one of you for your love and wishes.Your blessings made this beautiful day even more meaningful.

# కేంద్ర మంత్రి జితన్ రామ్ మాన్జీని కలిసిన విశ్వకర్మ జేఏసీ నాయకులు



హైదరాబాద్ / నగరనిజం : సూక్ష్మ, లఘు, మధ్యతరహా పరిశ్రమల మంత్రి జితన్ రామ్ జీని యూసఫ్ గూడలో ఉన్న ఎం.ఎస్.ఎం.ఈ కార్యాలయంలో విశ్వకర్మ జేఏసీ నాయకులు చేరాల జలంధరా చారి, శ్రీరామోజు బాల నరసింహా చారీలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా యాక్షన్ ప్లాన్ ప్రకారం కేటాయించబడుతున్న ఎంఎస్ఎంఈ నిధులు ఉత్పాదక శక్తి పెంచడానికి పరిశ్రమల ఏర్పాటు కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగించడం వలన జిల్లాల వారిగా పరిశ్రమల ఏర్పాటు జరగడంలేదని దీనివలన జిల్లాలోని యువత కూలీ, నాలి పనులు వెతుక్కుంటూ పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్లతో, పరిశ్రమల అధికారులతో, బ్యాంకు మేనేజర్లతో సమీక్షలు నిర్వహించి జిల్లా యాక్షన్ ప్లాన్ ప్రకారం కేటాయించబడిన ఎమ్మెస్ఎంఈ నిధులు 100% ఉత్పాదక శక్తి కలిగిన యువతకు పరిశ్రమలను కేటాయించి ఆయా జిల్లాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. యువత ఈ పథకము తమ దాకా రాకపోవడం పట్ల ఆవేదన చెందుతున్నారని గ్రామీణ ప్రాంతాలలో అవగాహన సదస్సులు నిర్వహించి తక్షణమే వారికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ విషయంలో తప్పక యువతకు పరిశ్రమలు అందే విధంగా కృషి చేస్తానని మంత్రి జితన్ మాన్ జి తెలిపారు.




# రుద్ర కార్తీక్

ఒక గొప్ప రోజు.
చుట్టూ చిరునవ్వులు,
ఆశీర్వాదాలతో నిండిన
వాతావరణం, రెండు కుటుంబాలు
కలసిఎ మా కన్నయ్య జీవితంలో తొలి
పెద్ద అడుగు.
అతడు వయస్సులో చిన్నవాడైనా
తను పంచిన ఆనందం చాలా పెద్దది.
పరిచయం లేని అన్ని వయస్సుల
పిల్లలతో కేక్ పంచుకుంటూ ప్రతి
మనసులో గుర్తుండిపోయే ముద్ర
వేసాడు.
మిర్యాల కుటుంబంలో
నా తండ్రిగారు పెద్దవారు, తర్వాత
తరం లో పెద్దవాడిగా నేనొచ్చాను,
ఇప్పుడు మా రుద్ర కార్తీక్ఎ మూడవ
తరం పెద్దవాడిగా అడుగు పెట్టాడు.
మూడు తరాలు, ఒక వారసత్వం,
ఎన్నెన్నో ఆశీర్వాదాలు.
మీ అందరి ప్రేమకూ,
శుభాకాంక్షలకూ మా
హృదయపూర్వక కృతజ్ఞతలు
మరియు వినయపూర్వక
నమస్కారాలు.
మీ ఆశీర్వాదాలతో ఈ అందమైన
రోజు మరింత అర్థవంతంగా
మారింది.

# బిఎమ్ కాన్సెప్ట్ హై స్కూల్ 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభం







హయత్ నగర్ / నగరనిజం : హయత్ నగర్ మదర్ డైరీ సమీపంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న బిఎమ్ కాన్సెప్ట్ హై స్కూల్ 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హై స్కూల్ చైర్మన్ బ్రహ్మయ్య, వైస్ చైర్మన్ ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ... ఈ విద్యాసంవత్సరం నుండి నర్సరీ నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు 25 శాతం ఫీజు రాయితీ అందిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతిభకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి విద్యార్థికి ప్రత్యేక శ్రద్ధ చూపుతామని పేర్కొన్నారు. విద్యార్థుల సాధనలో ముందడుగు వేయించేందుకు నూతన పద్ధతులు, సాంకేతిక పాఠ్యపద్ధతులను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. పిల్లల ప్రతిభను వెలికితీసే విధంగా ప్రత్యేక శిక్షణా పద్ధతులు, ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్, సమూహ కార్యక్రమాలు, సైన్స్ ఫెయిర్, స్పోర్ట్స్ ఈవెంట్స్ లాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో విద్యార్థులు అనేక రంగాల్లో రాణించేందుకు అవసరమైన మౌలిక వసతులు, సులభమైన లాబొరేటరీలు, గ్రంథాలయం, ఆట స్థలాలు, ప్రత్యేకంగా క్రీడా ఉపాధ్యాయుల సహకారం ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని విధాలుగా ప్రోత్సాహకరమైన వాతావరణం కల్పించనున్నామని, మరిన్ని వివరాల కోసం తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యాన్ని 8121673207, 9182872404 ఈ నెంబర్లో సంప్రదించవచ్చని వారు సూచించారు.

NN
NEWS
నగరనిజం